క్లుప్తంగా

స్వయం పాలన దినోత్సవం

దుగ్గొండి : మండలంలోని రేకంపల్లి లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గట్టికొప్పుల విజేందర్, జీవన్, కొంరయ్య, సుధాకర్, ప్రవళిక, శ్రావణి పాల్గొన్నారు.

రైతులు, అధికారులకు సహకరించాలి



చెన్నారావుపేట : వడగళ్ల వానతో నష్టపోయిన పంటల వివరాలను రైతులు వ్యవసాయ అధికారులకు అందించి సహకరించాలని సర్పంచ్ కొండవీటి పావని అన్నారు. ఈ మేరకు మండలంలోని తిమ్మరాయినిపహాడ్ పరిధిలో దెబ్బతిన్న పంటలను ఏఈఓ రఘుతో కలిసి ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు కొండవీటి ప్రదీప్‌కుమార్, కిశోర్, రైతులు ఉన్నారు.

నేడు తుది గడువు

సంగెం : ఇటీవల వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటల పరిహారం కోసం నమోదుకు నేడు(శనివారం) తుది గడువు అని మండల వ్యవసాయాధికారి సీహెచ్.యాకయ్య ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో ఏఈఓ, వీఆర్ఏ, పంచాయతీ కార్యదర్శి, సీఏ, ఫీల్డ్ అసిస్టెంట్లకు నష్టపోయిన పంటలను చూపించి పరిహారం వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. మండల స్థాయిలో ఏఓ, ఎంపీఓ, తహసీల్దార్‌ల ద్వారా నివేదిక ప్రభుత్వానికి అందజేయబడుతుందన్నారు.

ట్రస్మా డివిజన్ కమిటీ ఎన్నిక



పి.రమేష్, అధ్యక్షుడు



షేక్‌రంజాన్‌అలీ ప్రధాన కార్యదర్శి

నర్సంపేట : ట్రస్మా నర్సంపేట డివిజన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడిగా పాశికంటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా షేక్‌రంజాన్‌అలీ, కోశాధికారిగా మరియదాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోతె సమ్మిరెడ్డి, అడ్వైజర్ భూపాల్‌రావు, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వరంగల్ (పర్వతగిరి) : తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని రోళ్లకల్‌లో శుక్రవారం ఇన్‌చార్జ్‌ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ కమలపంతులు, ఏఎంసీ డైరెక్టర్లు, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' ప్రారంభం

నర్సంపేట రూరల్ : కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీటీసీ బండారి శ్రీలత రమేష్, సర్పంచ్ తుత్తూరు కోమల రమేష్ అన్నారు. నర్సంపేట మండలంలోని జీజీఆర్‌పల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఊరటి సుమలత, డాక్టర్ భరత్‌కుమార్, డాక్టర్ సజియా, శివ, వార్డు సభ్యుడు పురాని శివ, తుత్తూరు నర్సయ్య, బుసా రజిత, ఇంజపెల్లి లక్ష్మీ, ఏఎన్ఎం రాజకుమారి, రజనీ, ఆశ వర్కర్లు, శ్రీలత, ప్రేమలత, సంధ్య, స్వరూప, ప్రవలీలా తదితరులు పాల్గొన్నారు.

తలనీలాల వేలం

గీసుకొండ : మండలంలోని కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతర సందర్భంగా పోగు చేసిన భక్తుల తలనీలాల వేలం పాటను సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ శేషగిరి, అభివృద్ధి కమిటీ చైర్మన్ గడ్డమీది కుమారస్వామి తెలిపారు. ఆసక్తిగల వారు మధ్యాహ్నం 12గంటలకు ఆలయ కార్యాలయం వద్దకు వచ్చి బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు.

ఆర్థికసాయం

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని రోళ్లకల్ శివారు సాద్యతండాకు చెందిన మూడు శీను తల్లి మల్లి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా సేవాలాల్ యూత్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అనంతరం రూ.12వేల సాయం అందజేశారు. యూత్ అధ్యక్షుడు మూడు ప్రతాప్, దస్రు నాయక్, కృష్ణ, భాస్కర్, గణేష్, అనిల్, వెంకన్న, వినోద్, రాజు, సింగ్యా, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

ఐనవోలు : ఐనవోలు శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో పారిశుద్ధ్య బాధ్యతలు నిర్వహించిన ఎండీ.లతీఫ్‌ను ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చక సిబ్బంది స్వామి వారి ఫొటో అందించి శాలువా కప్పి శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



గీసుకొండ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



చెన్నారావుపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

- ప్రతిపక్షాల తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలి
- ఆత్మీయ సమ్మేళనాల్లో ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి

చెన్నారావుపేట : బీఆర్ఎస్ పాలనలోనే చెన్నారావుపేట మండలం అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్ గ్రామంలో పది గ్రామాలు కలుపుకొని యూనిట్‌గా తీసుకొని శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలోనే గిరిజన తండాలు ప్రగతి పథంలో నడుస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే నియోజకవర్గంలో రెండు పంటలకు సమృద్ధిగా సాగు నీరు అందుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీల తప్పుడు ఆరోపణలను కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు.పంట నష్టపరిహారాన్ని పార్టీల కతీతంగా ప్రతి రైతుకు, ప్రతి ఎకరాకు అందిస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందే విధంగా నాయకులు సహకరించాలన్నారు. అనంతరం శంకరం తండా, లింగగిరి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సమావేశంలో ఎంపీపీ బాదావత్ విజేందర్, జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫి, సొసైటీ చైర్మన్‌లు ముద్దసాని సత్యనారాయణరెడ్డి, మురహరి రవి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎంఏ గఫ్ఫార్, బాల్నె వెంకన్న, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచ్ కుండె మల్లయ్య, భూక్యా లింగంనాయక్, బద్దు నాయక్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

గీసుకొండ : ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే బాధ్యత నాయకులు, కార్యకర్తలదే అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దస్రుతండా సమీపంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో బొడ్డుచింతలపెల్లి, గీసుకొండ, కొనాయమాకుల, అనంతారం, రాంపురం, మనుగొండ చంద్రయ్యపల్లి గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీని నిలువరించి దేశాన్ని రక్షించగలిగే నాయకుడు కేసీఆర్ ఒక్కరే అన్నారు. ప్రభుత్వంపై బీజేపీ, కాంగ్రెస్‌లు చేస్తున్న తప్పుడు ఆరోపణలు తిప్పికొట్టాలన్నారు. ఐకమత్యంతో సమష్టిగా క్రియాశీలకంగా కృషి చేసి రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరగోని రాజ్‌కుమార్, చల్లా వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, మాజీ డైరెక్టర్ గుర్రం రఘు, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాధ, వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్, నాయకులు ముంత రాజయ్య, డోలె చిన్ని, సిరిసె శ్రీకాంత్, సర్పంచ్‌లు బోడకుంట్ల ప్రకాశ్, గోనె మల్లారెడ్డి, అంకతి నాగేశ్వర్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

వర్ధన్నపేట : మండలంలోని కట్ర్యాల శివారు ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఓ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి తెలిపారు. క్లస్టర్ గ్రామాలైన చెన్నారం, కాషగూడెం, ఉప్పరపల్లి, నల్లబెల్లి, రాంధన్‌తండా, చంద్రుతండా, రామోజీకుమ్మరిగూడెం, కట్ర్యాల, కడారిగూడెం, ఇల్లంద గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు.

ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి



చెన్నారావుపేట: పూజలు చేస్తున్న భక్తులు



ఖానాపురం : భూమి పూజ చేస్తున్న ఎంపీపీ

ఖానాపురం : సమాజంలోని ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని కోమటిపల్లితండాలో కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, సర్పంచ్ భూక్యా పద్మావతివెంకన్న, వెన్ను శృతిపూర్ణచందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జలాభిషేకం

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కంఠమహేశ్వరస్వామికి శుక్రవారం గౌడకులస్తులు జలాభిషేకం చేశారు. పవిత్రమైన జలాలు తీసుకొని కుటుంబ సమేతంగా గ్రామంలో ఊరేగింపుగా తరలివెళ్లి కంఠమహేశ్వరస్వామి, వనమైసమ్మ, ఎల్లమ్మలకు జలాభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. గుళ్లపెల్లి రమేష్, దొమ్మటి కార్తీక్, గుళ్లపెల్లి విజేందర్, గుళ్లపెల్లి మధు, స్వామి, రాజు, రాజేంద్రప్రసాద్, మడ్డి కుమారి, ప్రశాంత్, వినయ్, మల్లేష్, వేణు పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపురం : మండల కేంద్రానికి చెందిన దాసరి రమేష్ తండ్రి దాసరి భిక్షం అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావుతో పాటు మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు శుక్రవారం పరామర్శించారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : మండలంలోని పీజీతండా సర్పంచ్ సునావత్ మంగమ్మ భర్త రిటైర్డు ప్రొఫెసర్ కోబాల్ సింగ్ ఇటీవల తీవ్ర అనారోగ్యం బారిన పడి హన్మకొండలో చికిత్స పొంది శుక్రవారం ఇంటికి చేరుకున్నాడు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పీజీతండాకు వెళ్లి కోబాల్‌సింగ్‌ను పరామర్శించారు. సర్పంచ్ మంగమ్మను ఓదార్చారు. రూ.25వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాట్ల భద్రయ్య, లావుడ్యా శ్రీనుబాబు, సునావత్ రాంధన్, రాజశేఖర్, రాజు, సారయ్య, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన ఉండాలి

రాయపర్తి : పౌరహక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జేతురాంతండాలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగం పౌరులందరికి సమాన హక్కులను కల్పించిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కిషన్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



జేతురాంతండాలో పౌరహక్కులను వివరిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ

విద్యార్థులు కష్టపడి చదవాలి



నల్లబెల్లి: పదో తరగతి విద్యార్థులతో నాయకులు, ఉపాధ్యాయులు



ఖానాపురం: పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన దాత

ఖానాపురం : విద్యార్థులు కష్టపడి చదవాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ గుగులోత్ రాజేందర్, ఏలియా అన్నారు. ఈ మేరకు మండలంలోని మంగళవారిపేట హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, స్నాక్స్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కావొద్దన్నారు. ప్రశాంతంగా పరీక్షలు రాస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయులు రమేష్, రాజు, శ్రీనివాస్, సురేందర్, సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

నల్లబెల్లి : మండలంలోని నారక్కపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శుక్రవారం నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థి భరత్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందించారు. నాయకులు వక్కల చంద్రమౌళి ఒదేల రవి, విద్యా కమిటీ చైర్మన్ రాయసాబ్, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్, వాల్యా, రాంమనోహర్, జ్యోతి, ఆశ సుల్తాన, రాజు, సీఆర్‌పీ రాజేందర్ పాల్గొన్నారు.

జెడ్పీఎస్ఎస్‌లో వీడ్కోలు

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని చౌటపల్లి జెడ్పీఎస్ఎస్‌లో పదోతరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జి.లింగారెడ్డి మాట్లాడుతూ.. పదోతరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఎస్ఎంసీ చైర్మన్ సోమయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నైతిక విలువలు అలవర్చుకోవాలి

ఐనవోలు : విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలని స్వచ్ఛంద సామాజిక సేవా కార్యకర్త బంకా మాణిక్యరావు ఆకాంక్షించారు. మండలంలోని నందనం గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బంగారు బాబు అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌లో మాణిక్యరావు మాట్లాడారు. విద్యార్థి దశలోనే తల్లిదండ్రులు, గురువులను గౌరవించడాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

సామగ్రి అందజేత

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌కు 'బెస్ట్ రన్నర్' స్వచ్ఛంద సంస్థ సభ్యులు శుక్రవారం రూ.1.10 లక్షల విలువైన కంప్యూటర్లు, ఎల్సీడీ టీవీ, ట్యాబ్ మెటీరియల్, స్కానర్ కం ప్రింటర్, గ్రంథాలయ పుస్తకాలను ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఈ సందర్భంగా వారిని జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, ఉపాధ్యాయులు సన్మానించారు.

పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం

- ఎమ్మెల్యే అరూరి రమేష్



వర్ధన్నపేట: చెక్కు అందజేస్తున్న అరూరి రమేష్

వర్ధన్నపేట : పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన పలువురికి వైద్య చికిత్స ఖర్చుల కోసం సీఎం సహాయ నిధి ద్వారా రూ.1.17 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, సర్పంచ్ గుజ్జ సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

నర్సంపేట : పేదలకు సీఎంరిలీఫ్ ఫండ్ వరంలా మారిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం దుగ్గొండి, నల్లబెల్లి మండలాలకు చెందిన 32మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.10లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తుకు ఆర్థికసాయం అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరులో నర్సంపేట నియోజకరవర్గం మూడో స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి రాష్ట్ర సభ్యుడు రాయిడి రవీందర్‌రెడ్డి, ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ గ్రామఅధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్ష సెంటర్ల పరిశీలన



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న సుజన్ తేజ

చెన్నారావుపేట : ఈ నెల 3వ తేదీ నుంచి నిర్వహించే పదోతరగతి పరీక్షా సెంటర్లను మండల నోడల్ అధికారి ఉండ్రాతి సుజన్‌తేజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో 200మంది, చెన్నారావుపేట హైస్కూల్ సెంటర్‌లో 139మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని అన్నారు. డ్యూయల్ డెస్క్, తాగునీటి వసతి, టాయిలెట్స్, కరెంట్, ఫ్యాన్స్, లైట్‌లు, గదులు, సీసీ కెమెరాలు, ఓఎంఆర్ స్టిక్కర్స్, కంపౌండ్ వాల్ తదితర అంశాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీఎస్‌లు, డీఓలు ప్రసన్నలక్ష్మీ, రజిని, సిబ్బంది స్వర్ణలత, సీఆర్పీ సంపత్ ఉన్నారు.

రైతును రాజును చేయడమే ధ్యేయం



నెక్కొండ: సమావేశంలో మాట్లాడుతున్న రాము



దుగ్గొండి: మాట్లాడుతున్న రాజేశ్వర్‌రావు

నెక్కొండ : రైతును రాజును చేయడమే ప్రభుత్వ ధ్యేయమని నెక్కొండ పీఏసీఎస్ చైర్మన్ మారం రాము పేర్కొన్నారు. గతంలో సీ గ్రేడ్ ఉన్న నెక్కొండ పీఏసీఎస్ నేడు లాభాలార్జిస్తు ఏ గ్రేడ్‌కు చేరుకుందని ఆయన అన్నారు. పీఏసీఎస్‌లో శుక్రవారం సంఘం మహాసభ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ దూర దృష్టితో రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. వరి ధాన్యం, మొక్కజొన్నల కొనుగోళ్ల ద్వారా రూ.43లక్షలు కమీషన్ సమకూరిందన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె వెంకన్న, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సీఈఓ మోడెం సురేష్, సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి, రైతు సమన్వయ కమిటీ జిల్లా సభ్యుడు చల్లా చెన్నకేశవరెడ్డి, డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు ఆస్తులు.. సహకార సంఘాలు

దుగ్గొండి : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అన్నదాతలకు ఉమ్మడి ఆస్తులని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని సొసైటీ చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సొసైటీ రూ.32 కోట్ల టర్నోవర్ సాధించిందన్నారు. సొసైటీ పరిధిలోని 12గ్రామాల రైతులకు అన్నీ రకాల ఎరువులను సకాలంలో అందించడం జరుగుతుందన్నారు. ఎల్‌టీ రుణాలు తీసుకుని బకాయి పడిన వారికి ఏక కాలంలో చెల్లిస్తే రూ.20 శాతం తగ్గించాలని మహాసభ తీర్మానించడం అభినందనీయమన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గుడిపెల్లి ధర్మారెడ్డి, డైరెక్టర్లు శ్యాంసుందర్‌రెడ్డి, మేర్గు రాజు, సాంబయ్య, సూరారెడ్డి, పురుషోత్తం, సీఈఓ ములుక రాజన్న, ఓంకార్, సుధాకర్, రంగయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



నర్సంపేట: మాట్లాడుతున్న హెచ్ఎం మాధవి



నెక్కొండ: చిరుధాన్యాలతో చేసిన వంటలను పరిశీలిస్తున్న ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్



ఖానాపురం: వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది



చెన్నారావుపేట: ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్‌వైజర్ మంజుల

నర్సంపేట : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జెడ్పీఎస్ఎస్(బాలికలు) హెచ్ఎం మాధవి అన్నారు. ఈ మేరకు పోషణ్ పకోడ్ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై శుక్రవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు చిరుధాన్యాలు, రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ గ్రామంలో అందుబాటులో ఉన్న ధాన్యాలు, ఆకు కూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మార్త, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రూనీస్, ఏఎన్ఎం కవిత, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

ఖానాపురం : విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఐనపల్లి జ్యోతిబాపూలే పాఠశాలలో పోషణ్ పకోడ్‌లో భాగంగా శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ భూపేష్, ఏఎన్ఎంలు సునీత, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చేతులు శుభ్రం చేసుకోవాలి

చెన్నారావుపేట : భోజనం చేసే ముందు చేతులను శుభ్రం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల, సర్పంచ్ బాదావత్ మంగమ్మ, హెచ్ఎం భాస్కర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని బాపునగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశుభ్రతపై పలు సూచనలు చేసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కత్తి సుగుణ, సుజాత, వినోద, విజయ, కృష్ణవేణి, శ్రీను, వీరమ్మ, తల్లులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోషకాహారం పంపిణీ

నెక్కొండ : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం పోషకాహారం పంపిణీ చేస్తోందని ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ అన్నారు. మండలంలోని దీక్షకుంట అంగన్‌వాడీ సెక్టార్ పరిధిలోని ముదిగొండలో శుక్రవారం పోషకాహార పక్షం కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని, మాట్లాడారు. రక్తహీనత నివారణకు చిరుధాన్యాలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోర్లపాటి శైలజ, ఏసీడీపీఓ విద్య, సీసీ శారద, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హేమలత, టీచర్ విజయలలిత, సెక్టార్ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



రాయపర్తి : మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అదే గ్రామానికి చెందిన దొమ్మటి సుభాష్‌గౌడ్ రూ.7వేల విలువ చేసే యోగా మ్యాట్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ నోముల రంగయ్య మాట్లాడుతూ.. యోగా చేయడం వల్ల విద్యార్థులు పాఠశాలలో ఆరోగ్యంగా చదువును కొనసాగిస్తారన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, యోగాలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ వసుంధర్, సీఆర్‌పీ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.